
త్యాగయ్య

## పురుష తారలు.

| | | |
|---|---|---|
| వి. నాగయ్య | ... | త్యాగయ్య |
| యస్. లింగమూర్తి | ... | జపేశఁ |
| న్యాపతి నారాయణమూర్తి | ... | శరభోజిరాజు |
| రాయప్రోలు సుబ్రహ్మణ్యం | ... | వెంకటరమణ భాగవతర్ |
| కె. దొరస్వామి | ... | సుందరేశ ముదలియార్ |
| యమ్. సి. రాఘవఁ | ... | మార్తాండ భాగవతర్ |
| నటేశం | ... | బొబ్బిలి కేశవయ్య |
| కె. వి. సుబ్బరావు | ... | ధనపాలశెట్టి |
| ప్రయాగ నరసింహ శాస్త్రి | ... | గణపతి (శిష్యుడు) |
| అశ్వత్థామ | ... | రాముడు |
| నారాయణరావు | ... | సేనానాయకుడు |
| వేదాంతం లక్ష్మీకాంతం | ... | నారద (మారువేషము) |
| కుంపట్ల ఏ. యల్. నారాయణ<br>అప్పలాచార్లు | } | కూచిపూడి భాగవతులు |
| జి. వెంకటస్వామి రాజు | ... | శిష్యుడు |

## స్త్రీ తారలు.

| | | |
|---|---|---|
| బి. జయమ్మ | ... | ధర్మాంబ |
| సవితాదేవి | ... | చపల |
| హేమలతాదేవి | ... | కమలాంబ |
| సుందరలక్ష్మి | ... | సీతాలక్ష్మి |
| జయపంతి | ... | ఆస్థానగాయనీమణి |
| జి. విశ్వేశ్వరమ్మ | ... | వెంకమ్మ |
| బేబి టి. శ్యామల | ... | రాధ |
| బేబి వనజ | ... | కృష్ణుడు |

# త్యాగయ్య.

"సంగీత జ్ఞానము భక్తివినా । సన్మార్గము కలదే మనసా" అంటూ తంజాపుర మండలంలోని తిరువయ్యారు రాజవీధులలో ముక్తికోసం నాదోపాసన చేస్తున్న రామభక్తుడు త్యాగరాజు. తంజాపుర సంస్థానాధీశులు, సాహిత్య విద్యాభోజులైన శరభోజుని సంస్థానంలో గౌరవం గడించటమే ఆనాటి విద్వాంసుల ఆదర్శం, ఘనత తిరువయ్యారు నివాసి, మార్తాండ భాగవతరు శిష్యురాలు, చపల, తంజాపురంలో రాజనర్తకి అయింది. ఆమెను సన్మానించటానికి తిరువయ్యారులో ప్రముఖులు సభ జరిపి, త్యాగరాజునూ ఆయన అన్నగారగు జపేశాన్నీ ఆహ్వానించారు. తన కౌ నాట్యాలు నచ్చవని త్యాగయ్య రానందున మార్తాండ భాగవతరు త్యాగయ్యను ముష్టివాడని, గర్వపోతనీ సభలో నిందించాడు. జపేశం మొహం చిన్నపుచ్చుకొని ఇల్లు చేరుకున్నాడు. దేశంలో నలుగురితోబాటు తన సంగీతాన్ని వినియోగించమనీ, గౌరవంగా జీవించమని జపేశం త్యాగయ్యను మందలించాడు కాని త్యాగయ్య యెరిగిందల్లా రాముడు, రామసంకీర్తనమే.

దానికితగినట్టు సంసార స్థితులుకూడా అనుకూలంగాలేవు. జపేశం భార్య కమలాంబకు మరదీ, తోడికోడలగు ధర్మాంబకూడా సంసారానికి పూచిక పుల్లంతయినా తోడుపడడంలేదని కడుపుమంట. ధర్మాంబ భర్తసేవకూ సీతా భర్తసేవకూ పోగా యే మాత్రం తీరిక ఉన్నా అక్కగారి చేతి కడ్డువచ్చి ఏదో ఇంటి పని అందుకునేది. కాని కమలాంబ ఏదో సాకుపెట్టి తలా నాలుగూ వడ్డిస్తూనే వుండేది. త్యాగయ్యకు ధర్మాంబకు ఆ యింట్లో అనురాగపాత్రమైంది అన్న కూతురు సీతామహాలక్ష్మి ఒక్కతే. ఆ యిద్దరి మధ్యనే ఆమె పెరిగి మెలగుతూ వారికి మనశ్శాంతి కలిగించేది.

తమ్ముడు ప్రపంచానికి యెందుకు కొరగాకుండా విరక్తుడై పోతూండటం చూచి అన్నగారు జపేశం పనిగట్టుకు బయలుదేరి తంజాపురం సంస్థానంలో విద్వాంసుడూ, త్యాగయ్యకు సంగీత శిక్షా గురువైన

కొంత వేంకటరమణ భాగవతరుగారిని జవేశం దర్శించి త్యాగయ్యకెలా గైనా సంస్థానంలో ప్రవేశం కల్పించమని ప్రార్థించగా సమయం కని పెట్టి కభురు చేస్తానన్నాడాయన.

అలాగే కొంతకాలం గడిచింది. త్యాగయ్య తన నాదోపాసనలో నానా అవస్థలూ పడుతున్నాడు. తన మనసుకు గోచరించే ఏదో అలౌ లోక మనోహర సంగీతం కంఠంలో పలుకడంలేదు. ఆ రోజుల్లో నే ఒక ఘనపాఠకుడు తిరువయ్యారులో కచ్చేరి చేశాడు. ఆ సమయాన దారిని పోతున్న త్యాగయ్యను పిలిపించి మార్తాండ భాగవతరు అవమానిం చాడు. త్యాగయ్య పడరాని మనోవేదనతో యిల్లుచేరి రాముని ముందు కరగి కన్నీరై తను పడ్డపాటు వెళ్లబోసుకొన్నాడు.

ఆర్తుడైన త్యాగయ్యమీద రాముని కనుగ్రహం కలిగింది. నారద మహర్షి వృద్ధ బ్రాహ్మణవేషంలో వేంచేసి "స్వరార్ణవ" మనే సంగీత లక్షణ గ్రంథం సత్కరించాడు. నారద దర్శనంతో త్యాగరాజుకు నాదం కైవసమయ్యింది. ఇక ఆయన నోట వెలువడినదంతా గానమే, వేదవేదాంత విజ్ఞానం ఆయన ముఖాన వెల్లివిరిసింది. ఆ నోటా ఆనోటా త్యాగయ్య కీర్తి పాండిత్యం తంజావూరు ప్రాకింది. గురువుగారి చెవిని బడి ఒకసారి రమ్మని త్యాగయ్యకు కభురుపెట్టారు. గురు సమ్ముఖాన పండిత సన్నిధిలో "ఎందరో మహానుభావు" లని పరవశుడై గానం చేశాడు త్యాగయ్య. అంతా ఆనందపడ్డారు.

తన శిష్యుని పాండిత్యప్రౌఢిని శరభోజీ మహారాజుతో విన్నవిం చాడు వేంకటరమణయ్య. మహారాజు కోరిక మేరకు త్యాగయ్యను రాజసభలో గానం చేయటానికి రమ్మని సబహుమానంగా ఆహ్వానం పంపించాడు. చపల కంటగించుకున్నది.

సంవత్సరాది పండుగనాడు బహుమానాలతో వచ్చిన రాజసేవకు లను జపేశం కూచోపెట్టి త్యాగయ్యను పిలుచుకువచ్చాడు.

త్యాగయ్య సిరినికాలదన్ని, రాముణ్నే కవుగలించుకొన్నాడు. జపేశం కడుపు భగ్గుమన్నది. కమలాంబ దాన్ని విసిరి మంట చేసింది.

తతిమ వెండి తెరలో చూడవచ్చును.

---



1. "సంగీత జ్ఞానము" (ధన్యాసి - ఆది)

ప॥ సంగీత జ్ఞానము భక్తివినా సన్మార్గముగలదే మనసా ॥సం॥

అ॥ ప॥ భృంగి నటేశ సమీరజమతంగ నారదాదులుపాసించే ॥సం॥

చ॥ న్యాయాన్యాయములు దెలుసును జగములు।
మాయామాయమని దెలుసును దుర్గుణ।
కాయజాదిషడ్రిపులజయించే।
కార్యము దెలుసును త్యాగరాజునికి ॥సం॥

1. (కానడ - ఆది)

ప॥ రామమంత్రవజపిసో హేమనుజ ॥రా॥

అ॥ ప॥ ఆ మంత్ర యీ మంత్ర నెచ్చి కెడలిబేడ
సోమశేఖరతన్న భామగె హేళిద మంత్ర ॥రా॥

చ॥ సకల వేదగళల్లి సారవాద మంత్ర
ముక్తిమార్గకె ఇదు మూల మంత్ర
భక్తిరసకె దారి పట్టకట్టువ మంత్ర
సుఖనిధి పురందర విఠలన్న మహా మంత్ర ॥రా॥

2. శ్రీకరంబైనట్టి - శ్రీ కృష్ణ తులసి
ఏక చిత్తంబుతో - ఏమరక దలతు
మహిలోన వెలసిన - మహాలక్ష్మి తులసిమరి సమర్పింతు

అరుణోదయము వేళ - అర్ఘ్యంబు లర్పించి
విరుజాజిమల్లెపూ - పూజలొనరించి
నైవేద్యములుబెట్టి - నీరాజనము లిచ్చి
జే కృష్ణ జే కృష్ణ జే కృష్ణ తులసి
జయలక్ష్మి - జయలక్ష్మి - జయలక్ష్మి తులసి.
అనుచు అంగనలెల్ల - ఆశ్రింతు రేని
అశుభంబులను బాపి - ఆదరించు
ముత్తైగు తనమిచ్చి - కాచి రక్షించు

జయకృష్ణ తులసి - జయలక్ష్మి తులసి
జయకృష్ణ - జయకృష్ణ - జయకృష్ణ తులసి.

## 3. (నీలాంబరి - ఆది)

ప॥ ఎన్నగా మనసుకురాని పన్నగశాయి సొగసు
పన్నగా కనుగొనని - కన్నులేలే, కన్నులేలే - కంటి
మిన్నలేలే ॥ ఎ॥

చ॥ సరసిజమల్లె తులసి, విరుజాజి పారిజాతపు
విరులచే బూజించని - కరములేలే, కరములేలే - యీ
కాపురములేలే ॥ ఎ॥

మాలిమిని త్యాగరాజు నేలిన-రామమూర్తిని
లాలించి పొగడిని - నాలికేలే - నాలికేలే - సూత్ర
మాలికేలే ॥ ఎ॥

## 4. (మోహన - ఆది)

1. నీ మాట లేమాయెరా - సామి - నాటి ॥ నీ॥
2. ఏమేమొ బోధించి యేమరజేసిన ॥ నీ॥
3. కోరి - విరిపానుపుపై ననుజేరి
కెమ్మోవి తేనె రుచిగోరి - తొలికూటమి
జేసిన, వగమరచి, పగదలచి - ననుసుమ
శరాళి - మదివిరాళి జేసెదు ॥ నీ॥
4. సరసజేరి మురిపించి - మరుకేళిమేను మరపించి
మరువనంచు బాసజేసి వీడగనగునా. తగునా చెలువుడ ॥ నీ॥

## 5.

దునియా తేరి సర్కార్ మే సర్ ఆవ్ నర్ఘుకాదే
ఔర్ హింద్ కే ఇఖ్బాల్ కో, అజ్మత్కాదు ఆదే

ఇన్ దేశీకీ తుధాక్ బితాసారే జహామే
భారత్ కే జవామర్ద్ కీలల్కార్ సునాదే



ఇస్ రాజ్ మే శీరీశక్కర్ హిందు ఓ ముస్లిం
దోనో మే ముహబ్బత్ కీ తడప్ ఔర్ బఢాదే

యుం జింద్ ఏ జావీద్ హో దర్బార్ కీ రౌనక్
ఖుర్షీద్ భీ మహతాబ్ భీ ఆఖోం కోఝుకాదే.

## 6. (కామవర్ధని - రూపకం)

ప॥ ఎన్నగాను రామ భజన - కన్నమిన్నయున్నదా ॥ ఎ॥

అ॥ ప॥ సన్నుతించి శ్రీరామ చంద్రు దలచవే మనసా ।
కన్న విన్నవారి వేడుకొన్న నేమి ఫలము మనసా ॥ ఎ॥

చ॥ రామచిలుక నొకటి పెంచి ॥ ఎ॥

## 7. (కమాస్ - ఆది)

రారే - రారే - పిల్లలారా బొమ్మల పెళ్ళి చేదాము
హా హా హా హా హా హా - హో హో హో

కన్యాదాతలు మేము । మరి పెండ్లికొడుకు మావాడు
అపరంజి బొమ్మ మాపిల్ల । సరి చందమామ మావాడు
హా హా హా - హా హా హా హా

కుదిరిందీ - కుదిరిందీ ఇద్దరికీ జత కుదిరిందీ
పంచ భక్ష్య పరవాన్నంబులతో పప్పాధప్పళం మాకీవేళ
ఏమండోయ్ వియ్యంకులవారు । లగ్గానికి దయచేయండి
ఆరువేల వరకట్నం । ఆ పైనిలాంచనాలు - ఇస్తారా
హో హో హో హో హో హో హో

పిల్లల సంగతేమన్నారు - రవ్వల కమ్మలు యిస్తారా - పచ్చ
బేసరి తెస్తారా।

హో హో హా హో హో హో

పిల్లకు పిల్లాడే సొమ్ము - హా హా హా హా
అలాగైతే మా పిల్లేమీ పిల్లాడికి కట్నం ।
బలె - బలె - కుదిరిందీ - కుదిరిందీ । ఇద్దరికీ జత కుదిరిందీ ।

కుప్పాడి పెళ్ళి కుదిరిందీ - మన కుప్పాడి పెళ్ళి కుదిరిందీ ।
రారే - రారే - పిల్లలారా - బొమ్మల పెళ్ళి చేదాము ।
అందమైన - కుందనంపు - బొమ్మల పెళ్ళి చేదాము ।
మన కుప్పాడి పెళ్ళి చేదాము ।
రారే - రారే - పిల్లలారా - బొమ్మల పెళ్ళి చేదాము ॥

### 8. (భైరవి - ఆది)

ప॥ శ్రీనారద మౌని - గురురాయగంటి
ఏనాటి తపమో - గురురాయ ॥ శ్రీ ॥

అ॥ ప॥ మనసార కోరితి - గురురాయ నేడు
కనులార కనుగొంటిని గురురాయ ॥ శ్రీ ॥

రాజిల్లు వీణెగల గురురాయ
త్యాగరాజుని బ్రోచిన సద్గురురాయ ॥ శ్రీ ॥

### 9. (అఠాణ - ఆది)

అ॥ ప॥ బాల కనకమయచేల సుజన పరిపాల శ్రీరమా
లోల - విధృతశరజాల - శుభద - కరుణాల
వాల - ఘననీల - నవ్యవన మాలికాభరణ ॥
ఏల నీ దయరాదు పరాకు
జేసెదవేల - సమయము గాదు ॥ ఏ

### 10. (ఆరభి - ఆది)

ప॥ సాధించెనే ఓ మనసా ॥ సా ॥
అ॥ ప॥ బోధించిన సన్మార్గవచనముల బొంకుజేసి తాపట్టినపట్టు ॥ సా ॥

(పంతువరాళి - ఆది)

ప॥ శివ - శివ - శివ యనరాదా ॥ శి ॥
ఓరి భవభయ బాధల నణచుకోరాదా ॥ శి



(హిందోళ - ఆది)

ప॥ సామజవరగమన - సాధు హృత్సారసాబ్జ పాల
కాలాతీత - విఖ్యాత ॥ సా ॥

అ॥ ప॥ సామ నిగమ జ సుధామయగాన వి । చక్షణ గు
ణశీల దయాలవాల మాం పాలయ ॥ సా ॥

### 11. ("మధ్యమావతి" - రూపకం)

ప॥ అలకలల్ల లాడగ గని - ఆరాణ్ముని యెటుపొంగెనో ॥ అ ॥
అ॥ ప॥ చెలువు మీర గను మారీ చుని మదమణచేవేళ ॥ అ ॥
చ॥ ముని కనుసైగ దెలిసి శివ - ధనువును విరిచే సమయ
మున త్యాగరాజ విను - తుని మోమున రంజిల్లు ॥ అ ॥

### 12. (శ్రీరాగం - ఆది)

ప॥ ఎందరో మహానుభావులు - అందరికి వందనములు ॥ ఎం ॥
అ॥ ప॥ చందురు - వర్ణుని యందచందమును హృదయార
విందమున జూచి బ్రహ్మానందమను భవించు వా ॥ రెం ॥
సామగానలోల - మనసిజలావణ్య ధన్యమూర్ధన్యు ॥ లెం ॥
మానస వనచరసంచారము నిలిపి మూర్తిబాగుగ
పొడగ నేవా ॥ రెం ॥

సరగున పాదములకు స్వాంతమను - సరోజమును
సమర్పణము సేయు వా ॥ రెం ॥

హొయలు మీరనడలు కల్గుసరసుని సదా కనుల
జూచుచును పులకశరీరులై యానంద పయోధినిమ
గ్నులై ముదంబు నను యశముగల వా ॥ రెం ॥
భాగవత రామాయణ గీతాది శ్రుతి శాస్త్ర పురాణపు
మర్మములన్ శివాదిషణ్మతములగూఢములన్ ముప్పదిముక్కో
టి సురాంతరంగముల భావంబుల నెరిగి భావరాగలయాది సౌఖ్య
ముచే చిరాయువుల్ కలిగి నిరవధి సుఖాత్ములై
త్యాగరాజాప్తులైన వా ॥ రెం ॥

## 13. (సురటి - ఆది)

నినైందురుగుం ఎన్నై వరుంద విడలామో
నిద్దిరయిలుం ఉన్నై ॥ ని ॥
కనిందతీంజావై కలంద సుస్వరగాన కళారసికా
ఎన్నేరముం ॥ ని ॥
జాతి మత భాషై భేదమిల్లామల్
తన్నుయిర్ పోలవె మన్నుయిర్ కాత్తిడుం
నీతియుం నావలర్ పావలర్ పోల్
నిరై ప్రీతియుం పుగళ్ పరవుం మిగుం అళగుం ॥ ని ॥

## 14. (కల్యాణి - చాపు)

ప॥ నిధి చాల సుఖమా రాముని స। న్నిధి సేవసుఖమా
నిజముగ బల్కు మనసా ॥ ని ॥
అ॥ ప॥ దధి నవనీత క్షీరములురుచో - దాశరథి ధ్యాన
భజన సుధారసమురుచో ॥ ని ॥
దమశమమను గంగాస్నానము సుఖమా।
కర్దమదు ర్విషయకూప స్నానము సుఖమా।
మమత బంధనయుతనరస్తుతి సుఖమా।
సుమతి త్యాగరాజనుతుని కీర్తన సుఖమా ॥ ని ॥

## 15. (భ జ న)

1. శ్రీ కల్యాణగుణాత్మకరాం। సకలభూతపరమాత్మారాం
2. నిత్యానంద నిరంజనరాం। సత్యాశ్రయ జనరంజనరాం
3. చండభానుకుల మండనరాం। శ్రీమద్దశరథ నందనరాం
4. కౌసల్యాసుఖ కారణరాం। విశ్వామిత్ర ప్రియధనరాం
5. రామరామజయ రాజారాం। రామరామశ్రీ సీతారాం
6. బాలురమయ్య జానకిరాం। భజనచేసెదము సీతారాం
7. అబలులమయ్య జానకిరాం। ఆదరించుమము సీతారాం
8. అనాథబంధో జానకిరాం। అహల్యవందిత సీతారాం
9. రామరామజయ రాజారాం। రామరామజయ సీతారాం.



## 16. (బిలహరి - ఆది)

ప॥ దొరకునా యిటువంటి సేవ ॥ దొ ॥

అ॥ ప॥ దొరకునా అల్ప తప మొనరించిన భూసురవరుల
కునైన సురులకైన ॥ దొ ॥

చ॥ తుంబుర నారదులు సుగుణ కీర్తనంబుల నాలాప
ము సేయగా। అంబరీష ముఖ్యులు నామము సే
యగా। జాజులు పైచల్లగా। బింబాధరులగు
సురవారయలి వేణులు నాట్యములాడగా। అం
బుజ భవపాకారులిరుగడల - నా న్వయ బిరు
దావళిని పొగడగ। అంబరవాస సతులు కర కం
కణంబులు ఘల్లని విసరగమణి హా। రంబులు
కదలగనూచే - ఫణితల్పంబున నెలకొన్న హరిని కనుగొన ॥ దొ ॥

తామసగుణరహిత మునులకు పొగడతరము గాక
నే భ్రమసి నిల్వగా। శ్రీమత్కనకపు తొట్లపైని
చెలువొంద కొలువుండగా ॥ కామితఫలదాయ
కి యాసీతాకాంతుని కనియుప్పొంగగా। రామ
బ్రహ్మ తనయుడౌ త్యాగరాజుతా బాడుచు
నూచగా। రాముని, జగదుద్ధారుని, సురరిపు భీ
ముని, త్రిగుణాతీతుని, పూర్ణకాముని, చిన్మయ
రూపుని, సద్గుణధాముని కనులార మదిని కనుగొన ॥ దొ ॥

## 17. (అష్టపది)

రాధికా! కృష్ణా! రాధికా!
రాధికా! తవ విర హే కేశవ!

(కమాస్)

స్తనవినిహిత మపి హారముదారం
సామనుతే కృశతనురివ భారం ॥ రా ॥

(వసంత)

దిశి దిశి కిరతిసజల కణ జాలం
నయన నళినమివ విగళితనాళం ॥ రా ॥

(ముఖారి)

హరిరితి - హరిరితి - జపతి సకామం
విరహవిహిత మరణేన నికామమ్ ॥ రా ॥

(షణ్ముఖప్రియ)

శ్రీ జయదేవ భణితమితిగీతమ్
సుఖయతు కేశవ పదముపనీతమ్ ॥ రా ॥

18. (తోడి - రూపకం)

ప॥ ఆరగింపవే పాలార గింపవే
అ॥ ప॥ రఘువీర జనకజకర పవిత్రమా వెన్న పా ॥ లా ॥
సారమైన దివ్యాన్నము షడ్రసయుత భక్షణములు
దారసోదరాదులతో త్యాగరాజవినుత పా ॥ లా ॥

19. (ఖరహరప్రియ)

ప॥ విడముసేయవే నన్ను విడనాడకవే ॥ వి ॥
అ॥ ప॥ పుడమి తనయ చేతి మంచి మడుపులంచు దలచి దలచి ॥ వి ॥

20. (రీతిగౌళ)

ప॥ జో జో శ్రీరామా ఆనంద ఘన ॥ జో ॥
అ॥ ప॥ జో జో దశరథ బాల - రామా - జో జో
బూజా లోల - రామ ॥ జో ॥
చ॥ జో జో రఘుకులతిలక రామ - జో జో కుటి
లతరాళక రామ ॥ జో ॥
జో జో మృదుతరభాషరామ - జో జో మం
జులవేషరామ ॥ జో ॥
జో జో త్యాగరాజార్చిత జో జో భక్త
సమాజరామ ॥ జో ॥



21. (హరికాంభోజి - ఆది)

ప॥ నే నెందు వెదుకుదురా శ్రీ హరి ॥ నే ॥
అ॥ ప॥ ఆనాల్గు మోములవాని మొరనాలగించిరాని। నిన్ను ॥ నే ॥
చ॥ కలుషాత్ముడై - దుష్కర్మయుతుడై - పలుమారు
దుర్భాషియై ॥ నే ॥
ఇలలో భక్తాగ్రేసరులలో వేషియైత్యాగ రాజపూజిత ॥ నే ॥

22. (కళావతి - ఆది)

ప॥ ఎన్నడు జూతునో - ఇనకుల తిలక ॥ ఎ ॥
అ॥ ప॥ పన్నగశయన భక్తజనావన - పున్నమచందురు
బోలు ముఖంబును ॥ ఎ ॥

(దేవగాంధారి - ఆది)

ప॥ నా మొరాలకింప వేమి శ్రీరామ ॥ నా ॥

(శ్రీరంజని - ఆది)

ప॥ మారుబల్కకున్న వేమిగా - మా మనోరమణ ॥ మా ॥
అ॥ ప॥ జారచోర భజనజేసితినా - సాకేతసదన ॥ మా ॥

23. (స్వరభూషణి - రూపకం)

ప॥ వరదరాజ ని నేకోరివచ్చితి మ్రొక్కెరా ॥ వ ॥
అ॥ ప॥ సురలు మునులు భూ సురులు చుట్టిచుట్టి సేవించే ॥ వ ॥
చ॥ వరగిరి వైకుంఠ మట వర్ణింప తరముగాదట
నిర్జరులను తారకలలో చంద్రుడవై
మెరయుదువట వరత్యాగరాజనుత గరుడసేవ జూడ ॥ వ ॥

24. (గౌళిపంతు - ఆది)

ప॥ తెరతీయగరాదా నాలోని ॥ తె ॥
అ॥ ప॥ పరమపురుష ధర్మాదిమోక్షము, పారదోలుచున్నది
నాలోని ॥ తె ॥

చ॥ వాగురమని తెలియక మృగగణములు వచ్చి
తగులురీతి యున్నది
వేగమె నీ మతము ననుసరించినను త్యాగ
రాజనుతమదమత్సరమను ॥ తై

## 25. (ఖరహరప్రియ - ఆది)

అ॥ ప॥ శివుడనో మా ధవుడనో కమలభవుడనో పరబ్రహ్మమనో
ఎవరని నిర్ణయించిరిరా, నిన్నె ట్లారాధించిరిరా
నరవరు లెవరని నిర్ణయించిరిరా.

## 26. (పద్యము)

నల్లనివాడు పద్మనయనంబులవాడు
కృపారసంబు పై జల్లెడు వాడు
మాళిపరి సర్పిత పింఛము వాడు
నవ్వురాజిల్లెడు మోము వాడొకడు
చెల్వలమాన ధనంబు దెచ్చె
నోమల్లియలార మీ పొదల మాటున
లేదు గదమ్మ చెప్పరే!

## 27. (ఆనందభైరవి - ఆది)

రాధ : మధురానగరిలో చల్లలమ్మబోను
దారి విడుము కృష్ణా, కృష్ణా ॥ మ
మా పటివేళకు మరలి వత్తు నిక
పట్టకు కొంగు గట్టిగ నీ విక
దారి విడుము కృష్ణా, కృష్ణా

కృష్ణ : సుదతిరో నిన్ను వదలెద గాని
దారి సుంకము నా కొసగి
తరలి పోగదవె భామా

రాధ : కొసరి కొసరి నాతో సరసము లాడకు
రాజమార్గమిది - సరసములాడకు - కృష్ణా ! కృష్ణా !



వ్రజవనితలు ననుచేర వచ్చిరదె
విడు విడు - నిలు నిలు - విడు విడు
నా చెయ్యి - కృష్ణా! కృష్ణా!

## 28. (మోహన - ఆది)

అ॥ ప॥ వనజనయన మోమునుజూచు టే జీ । వనమని
నెనరున - మనసు మర్మము దెలిసి
నను పాలింప నడచి వచ్చితివో - నా ప్రాణనాథ ॥

## 29. (శ్రీరాగము - ఆది)

1. కల్యాణము చూతము రారమ్మ - శ్రీ సీతారాముల । క ॥
2. ఇనకులసోముని మనసిజ కాముని
జనకరాజ సుత మానస చోరుని ॥ క ॥
8. సురలు మునులును శోభన మనగ
వైరి రాజులు శిరములు వంపగ
గురువులు మురియ - గరువము మెఱయ
హరుని విల్లునవలీలగ వంచి
ధరణి జాతకరమం దిన దేవుని ॥ క ॥

## 30. (మధ్యమావతి - ఆది)

1. ఎన్నడూ సేవించలేదిత డెవరే ఓ అక్కరో
ఇత డెవరే ఓ అక్కరో
వన్నెమీర శివచాపము వంచినాతడె చెల్లెలా
వంచి వించినాతడె చెల్లెలా ॥
2. బాలుడే ఏ లీలగా విల్లువంచెనే ఓ అక్కరో
ఎటు వించెనే ఓ అక్కరో
బాలుడైన భువనైకపాలుడే ఓ చెల్లెలా
భువనపాలుడే ఓ చెల్లెలా ॥

(కమాస్)

3. కమలాయ తనయుండీతని కన్నదెవ్వరే అక్కరో
ఈతని కన్నదెవ్వరే ఓ అక్కరో
సుమతీ సతీ కౌసల్యరాముడే ఓ చెల్లెలా
ఆ సతి రాముడే ఓ చెల్లెలా ॥
శ్యామ సుందర మోహానాంగుని పేరేమే ఓ అక్కరో
ఈతని పేరేమే ఓ అక్కరో
భామామణి శ్రీ జానకిరాముడే ఓ చెల్లెలా
రఘురాముడే ఓ చెల్లెలా ॥

31. (యదుకులకాంభోజి - జంపె)

ప॥ శ్రీరామ - రఘురామ శృంగారరామయని - చింతిం
పరాదె ఓ మనసా ॥ శ్రీ

1. అ॥ ప॥ తళుకుచెక్కిలి ముద్దుబెట్టు కౌసల్యమును ।
తపమేమిజేసెనో తెలియ కౌసల్య తపమేమి
జేసెనో తెలియ ॥ శ్రీ
2. దశరథుడు శ్రీరామరారాయని పిల్వమును ।
తపమేమి జేసెనో తెలియ - దశరథుడు తపమేమి
జేసెనో తెలియ ॥ శ్రీ
3. త్యాగరాజాప్తయని పొగడ నారదమౌని - తపమేమి
జేసెనో తెలియ ఆ మౌని తపమేమి
జేసెనో తెలియ ॥ శ్రీ

32. (పున్నాగవరాళి - త్రిశ్రి)

1. ఏ పూజచేసెనో యీ మహా సాధ్వి
ఏ నోము నోచెనో యీ మహా తల్లి
దీర్ఘ సుమంగలివై సతతము వర్ధిల్లవమ్మ ॥
2. భారతరమణులెల్ల కోరి కోరి ఆశించె
పరము భాగ్యమ్ము బడసి తనిపి తనిసి తరియింప
ఏ పూజచేసెనో యీ మహా సాధ్వి
దీర్ఘ సుమంగలివై సతతము వర్ధిల్లవమ్మ ॥



3. చిన్నారి కన్నెయై కన్న తలి దండ్రులకు
వన్నె చిన్నెలుజూపి వలపించి మురిపించి
పూర్వపుణ్యమునకు తగిన పురుషుని వరియించి
సహధర్మచారిణియై సాధుశీలయై వెలయ
ఏ పూజచేసెనో యీ మహా సాధ్వి
దీర్ఘ సుమంగలివై సతతము వర్ధిల్లవమ్మ ॥
4. పతిసేవా భాగ్యమే తనకు సౌభాగ్యమనుచు
పతియే తనకు దైవమనుచు పతియే తనగతియనుచు
పతీసేవా నౌకలోన భవసాగర మీది
పరమ భాగ్యమ్ము బడసి తనిసి తనిసి తరియింప
ఏ పూజచేసెనో యీ మహా సాధ్వి
దీర్ఘ సుమంగలివై సతతము వర్ధిల్లవమ్మ ॥

33. (మలయమారుతం - రూపకం)

ప॥ మనసా ఎటులోర్తునే - నామనవి చేకొనవే ॥ మ ॥
అ॥ ప॥ దినకరకుల భూషణుని - దీనుడవై భజనజేసి ।
దినము గడువుమనిన నీవు వినవదేల గుణ విహీన ॥ మ ॥

34. (సామ - ఆది)

ప॥ శాంతములేక సౌఖ్యములేదు - సారసదళనయన ॥ శా ॥
అ॥ ప॥ దాంతునికైన వేదాంతునికైన ॥ శా ॥

(చక్రవాకం - త్రిపుట)

ప॥ ఎటులబ్రోతువో తెలియ - ఏకాంతరామయ్య ॥ ఎ ॥
అ॥ ప॥ కటకట నా చరితము - కర్ణకఠోరమయ్య ॥ ఎ ॥

(సరస్వతీమనోహరి - దేశాది)

ప॥ ఎంతవేడుకొందు రాఘవ - పంతమేలరా ఓ రాఘవ ॥
అ॥ ప॥ చింత దీర్చుట కెంత మోడిరా
అంతరాత్మ! నా చెంతజేర । నిన్నెంత వేడుకొందురాఘవ ॥

35. (ఆభోగి - ఆది)

చ॥ ఖగరాజు నీయానతి విని వేగ చనలేడో
గగనానికిలకు బహుదూరం బనినాడో
జగమేలే పరమాత్మ, యెవరితో మొరలిడుదు
వగజూపకు, తాళను, నన్నేలుకోరా త్యాగరాజనుత। నీ
నగుమోముగనలేని నాజాలి దెలిసి
నను బ్రోవగరాదా శ్రీ రఘువర నీ ।న।

36. (బిలహరి - దేశాది)

ప॥ కనుగొంటిని శ్రీరాముని నేడు ॥క॥

అ॥ ప॥ ఇనకులమందు - యింపుగాను బుట్టి
ఇలలోనసీతా - నాయకుని నేడు ॥క॥

చ॥ భరత లక్ష్మణ శత్రుఘ్నులు కొలువ
పవమానసుతుడు పాదముల బట్ట
ధీరులైన సుగ్రీవ ప్రముఖులు
వినుతిసేయ, త్యాగరాజనుతుని నేడు ॥క॥

37

శ్లో॥ భజగోవిందం - భజగోవిందం - గోవిందం భజ మూఢమతే ॥
సంప్రాప్తేసన్నిహితేకాలే నహినహిరక్షతిడు కృఙ్కరణే ॥

2. సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం ।
నిర్మోహత్వే నిశ్చలతత్వం, నిశ్చలతత్వే జీవన్ముక్తిః ॥భ॥

## TECHNICIANS

*hotography;*
d. A. REHMAN

*Assts:*
VARAJ & MANI

*Sound:*
DINSHAW K. TEHRANI

*Assts:*
Meenakshisundaram & Vimalan

*Art Direction:* RAJU
*Art:* NAGOOR

*Dialogues:*
MUDRALA

*Studio:*
NEWTONE

*Editing:* JOSHI

*Assts:*
Jambu & Thangavelu

*Asst. Directors:*
P. CHENGAYYA, B. A., & T. V. RANGA RAO

*Director of Productions:*
A. M. GOPALIAH, M. A.

*roduction Manager:*
S. CHALAPATHI RAO

*Assts:*
S. K. CHARI & N. A. CHARI

*Story - Scenario - Music - Direction:*

**V. NAGIAH**

Asiatic Press Madras M.S. 258 Copies 5000 27-10-46



రేణుకావారి
త్యాగయ్య
టాకీగీతము
చిత్తూర్ వి.నాగయ్య గారు
హిస్ మాస్టర్స్ వాయిస్
రికార్డులలోనే పాడియున్నారు
గ్రామోఫోను వర్తకులందరి దగ్గర దొరకును